nipuna
Every Wednesday Free Supplement
05.
4 జూన్ 2025
పేజీలు 8

## స్కై వారియర్స్

'నమో డ్రోన్ దీదీ' పథకం కింద వ్యవసాయ డ్రోన్‌లను నడపటంలో శిక్షణ పొందిన సంగారెడ్డి జిల్లా మహిళలను 'స్కై వారియర్స్ (ఆకాశ యోధులు)'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. మన్ కీ బాత్ 122వ భాగంలో ప్రధాని మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో వ్యవసాయ రంగంలో డ్రోన్‌లను మహిళలు సమర్థంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఈ మహిళలు రోజూ 50 ఎకరాలకు పైగా పురుగు మందులను పిచికారీ చేస్తున్నారు. ఈ పథకంలో భాగంగా సంగారెడ్డిలోని పొదుపు సంఘాల నుంచి అత్యధిక మహిళలకు, 54 మందికి శిక్షణ ఇచ్చారు.

# సెకండ్ జనరేషన్ ఐఐటీలు

## ఐఐటీ భువనేశ్వర్

- ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో ఐఐటీని 2008లో ప్రారంభించారు. భువనేశ్వర్ శివారులోని బరౌనీ హిల్స్ ప్రాంతంలో 936 ఎకరాల విశాల ప్రాంగణంలో దీన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేక మెరైన్ క్యాంపస్ కలిగిన ఐఐటీగా ఇది రికార్డు సృష్టించింది. సముద్ర సంబంధిత అంశాలు, మత్స్య సంపద, ఎకోసిస్టమ్ పరిశోధన, అధ్యయనం కోసం ఈ క్యాంపస్‌ను ప్రారంభించారు. ఇక్కడ బేసిక్ సైన్సెస్, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ అండ్ మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎలక్ట్రికల్ సైన్సెస్, మినరల్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, ఎర్త్, ఓషన్ అండ్ క్లైమెట్ సైన్సెస్‌కు సంబంధించిన విభాగాలు ఉన్నాయి. యూజీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. శ్రీపాద కర్మలకర్ వ్యవహరిస్తున్నారు
- 200 మంది ఫ్యాకల్టీలు, 2900 మంది విద్యార్థులు, 150 మంది స్టాఫ్ ఉన్నారు. 20కి పైగా పేటెంట్లను ఈ సంస్థ సాధించింది.




## ఐఐటీ హైదరాబాద్



- రెండో తరం ఐఐటీల్లో హైదరాబాద్ ప్రముఖమైనది. 2008లో హైదరాబాద్ సమీపంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో దీన్ని ప్రారంభించారు. 2015లో సంగారెడ్డికి సమీపాన ఉన్న కందిలో 600 ఎకరాల ప్రాంగణంలో నిర్మించిన నూతన క్యాంపస్‌లోకి దీన్ని మార్చారు. యూజీ ప్రోగ్రామ్స్‌తో పాటు పీజీ, పీహెచ్‌డీ కోర్సులను ఐఐటీహెచ్ ఆఫర్ చేస్తుంది. సుమారు 50 పరిశ్రమలతో అనుసంధానం కావడమే కాకుండా ఇక్కడ చేసిన పరిశోధనలకు సంబంధించి సుమారు 80కి పైగా పేటెంట్లను ఫైల్ చేయడం ఒక రికార్డు. ఆదేవిధంగా కేంద్రం ప్రకటించిన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగుల్లో మొదటి తరం ఐఐటీలను దాటి ఎనిమిదో స్థానంలో నిలవడం మరో విశేషం.
- ఆదేవిధంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో బీటెక్‌ను ఆఫర్ చేస్తున్న తొలి ఐఐటీగా రికార్డు నెలకొల్పింది.

జపాన్, యూఎస్ఏ, ఆస్ట్రేలియా, కెనడా, యూరప్, తైవాన్ దేశాలకు చెందిన సుమారు 50 యూనివర్సిటీలతో ఎంఒయూలను చేసుకుని శరవేగంగావిద్యాభివృద్ధిలో పురోగమిస్తున్నది.
- ఐఐటీ హైదరాబాద్ లోగోను రెండు కీ పదాలతో రూపొందించారు. అవి 'Inventions and Innovations'
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. బీఎస్ మూర్తి వ్యవహరిస్తున్నారు.

## ఐఐటీ ఇండోర్

- 2009లో ఇండోర్ సమీపంలో దీన్ని ప్రారంభించారు. Knowledge is for the well-being of everyone అనే నినాదంతో ఏర్పాటు చేశారు. మొదట్లో ఈ క్యాంపస్‌ను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ దేవీ అహల్యా విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. మెంటార్‌గా ఐఐటీ బాంబే వ్యవహరించింది. తర్వాత శాశ్వత ప్రాంగణాన్ని ఇండోర్‌కు 25 కి.మీ. దూరంలోని సిమరోల్‌లో నిర్మించారు. సుమారు 501.42 ఎకరాల్లో దీన్ని ఏర్పాటు చేశారు.



- జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో ఈ సంస్థ దూసుకుపోతుంది. విశాలమైన ఆన్‌లైన్ లైబ్రరీ సౌకర్యం ఇక్కడి ప్రత్యేకత. బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను ఐఐటీ ఇండోర్ ఆఫర్ చేస్తుంది.
- ప్రస్తుత డైరెక్టర్‌గా ప్రొ. సుహాస్ ఎస్ జోషి వ్యవహరిస్తున్నారు.

## ఐఐటీ గాంధీనగర్




- సెకండ్ జనరేషన్ ఐఐటీల్లో గాంధీనగర్ ఐఐటీ ఒకటి. దీన్ని 2008లో ప్రారంభించారు. ఈ సంస్థకు మెంటరింగ్ ఇన్‌స్టిట్యూట్‌గా ఐఐటీ బాంబే వ్యవహరించింది. మొదట కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ బ్రాంచీలతో దీన్ని ప్రారంభించారు. సబర్మతి నదీ తీరాన గాంధీనగర్ సమీపంలోని పలాజ్ ప్రాంతంలో సుమారు 400 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు.
- 'Eat Right Campus', గృహ ఎల్ఈడీ (గ్రీన్)ల్లో 5స్టార్ రేటింగ్ సాధించిన మొదటి క్యాంపస్‌గా ఐఐటీ గాంధీనగర్ ఘనత సాధించింది.
- ఈ సంస్థ నినాదం 'స్టూడెంట్స్ ఫస్ట్'
- ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. రజత్ మూనా వ్యవహరిస్తున్నారు.

## ఐఐటీ రోపర్




- పంజాబ్‌లోని రూప్‌నగర్‌లో 2008లో ఐఐటీని ప్రారంభించారు. రోపర్ ఐఐటీ 2020లో పర్మినెంట్ క్యాంపస్‌లోకి మార్చారు. 525 ఎకరాల విస్తీర్ణంలో ఈ సంస్థ ఉంది. 12 డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి. ఇక్కడ బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ, వంటి పలు ప్రోగ్రామ్స్‌ను అందిస్తున్నారు. ఇటీవలే ఇక్కడ నాలుగేండ్ల టీచర్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఇది శరవేగంగా పాత ఐఐటీలతో పోటీ పడుతుండటం మరో విశేషం.

Motto: 'ధియో యో నః ప్రచోదయాత్' (Deploy our intellect on the right path)
- ఈ సంస్థ డైరెక్టర్‌గా ప్రొ.రాజీవ్ అహుజా వ్యవహరిస్తున్నారు

## ఐఐటీ జోధ్‌పూర్

- You are the entire Knowledge and Science అనే నినాదంతో దీన్ని 2008లో ప్రారంభించారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో 852 ఎకరాల సువిశాల ప్రాంగణంలో దీన్ని ఏర్పాటు చేశారు. మొదట్లో ఈ సంస్థకు మెంటార్‌గా ఐఐటీ కాన్పూర్ వ్యవహరించింది.
- మొదటి సెషన్ 109 మంది విద్యార్థులతో ఐఐటీ కాన్పూర్‌లో ప్రారంభించారు. అనంతరం 2017లో పూర్తిస్థాయిలో జోధ్‌పూర్‌లోని శాశ్వత ప్రాంగణానికి మార్చారు. బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను ఇక్కడ అందిస్తున్నారు.
- డైరెక్టర్‌గా ప్రొ. అవినాష్ కుమార్ అగర్వాల్ వ్యవహరిస్తున్నారు.
- ప్రస్తుతం ఈ క్యాంపస్‌లో 4760 మంది విద్యార్థులు, 286 ఫ్యాకల్టీలు, 229 స్టాఫ్ ఉన్నారు.





## ఐఐటీ రూర్కీ

- దేశంలోని అత్యంత పురాతన ఇంజినీరింగ్ కాలేజీ థామస్ కాలేజీ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్. తర్వాతి కాలంలో ఇది యూనివర్సిటీ ఆఫ్ రూర్కీగా తర్వాత ఐఐటీగా రూపాంతరం చెందింది. 1847లో ప్రారంభమైన ఈ కాలేజీ ఆసియా ఖండంలో అత్యంత పురాతనమైనదిగా కీర్తి గడించింది. 1949లో దీనికి యూనివర్సిటీ స్థాయిని ఇచ్చారు. 2001లో దేశంలో ఏడో ఐఐటీగా దీన్ని కేంద్రం ప్రకటించింది. 'Nothing can be achieved without hard work' అనే నినాదంతో దీన్ని ప్రారంభించారు. మొదట్లో రూర్కీ ప్రవేశాల కోసం ప్రత్యేక ఎంట్రన్స్ ఉండేది. తర్వాతి కాలంలో మిగిలిన ఐఐటీల ప్రవేశాల కోవలోకి దీన్ని తీసుకువచ్చారు. ఇక్కడ 23 డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. వాటిలో ప్రధానంగా ఇంజినీరింగ్, అప్లయిడ్ సైన్సెస్, హ్యూమానిటీస్ & సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్ విభాగాలు, యూజీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సులు ఉన్నాయి. 9 అకడమిక్ సెంటర్లు ఉన్నాయి.



- దీనికి డైరెక్టర్‌గా ప్రొ.కమల్ కిశోర్ పంత్ వ్యవహరిస్తున్నారు

## ఐఐటీ మండీ



- రెండో తరం ఐఐటీల్లో మండీ ఒకటి. దీన్ని 2009లో ప్రారంభించారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని మండీకి 14 కి.మీ. దూరంలో కమండ్ అనే ప్రాంతంలో, ఉహల్ నదీ తీరాన దీన్ని ఏర్పాటుచేశారు. ఈ సంస్థకు మెంటార్‌గా ఐఐటీ రూర్కీ వ్యవహరించింది.
- జర్మనీ, యూఎస్ఏలోని విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడానికి ఐఐటీ మండి ఒప్పందాలను చేసుకున్నది. అన్ని ఐఐటీలాగ్లే మండి ఐఐటీ కూడా బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను అందిస్తుంది. ప్రశాంత వాతావరణంలో నిర్మించిన క్యాంపస్ దీని సొంతం.
- సూపర్ కంప్యూటింగ్ పరమ్ హిమాలయ సర్వీసెస్‌ను ఈ సంస్థలో ఏర్పాటు చేశారు.
- ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. లక్ష్మీధర్ బెహరా వ్యవహరిస్తున్నారు.

## ఐఐటీ పట్నా




- 'One who aspires wisdom, attains it' అనే మోటోతో దీన్ని 2008లో ప్రారంభించారు. బీహార్ రాష్ట్ర రాజధాని పట్నాకు 40 కి.మీ దూరంలో సుమారు 500 ఎకరాల ప్రాంగణంలో దీన్ని ఏర్పాటు చేశారు. సింగపూర్, యూఎస్ఏ, ఆస్ట్రేలియా, కెనడాలోని పలు విశ్వవిద్యాలయాలతో ఐఐటీ పాట్నా కలిసి పనిచేయడానికి ఒప్పందం చేసుకుంది. ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, బేసిక్ సైన్సెస్‌లో యూజీ, పీజీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.
- ప్రస్తుతం ఈ సంస్థకు డైరెక్టర్‌గా ప్రొ. టీఎన్ సింగ్ వ్యవహరిస్తున్నారు